భాస్వరం.. నేలకు బలం

- భూమికి ముఖ్యమైన పోషకం
- జీవ ఎరువులతో మేలు
- సాగు భూమిలో పోషకాలు లభ్యం


మల్లాపూర్ మండలంలో సాగవుతున్న వరి పంట

మల్లాపూర్: భూమికి భాస్వరం ముఖ్యమైన పోషకం. గాలి, నీరు లాగే మొక్కకు కావాల్సిన 16 రకాల పోషకాలు భూమి ద్వారా మొక్కలకు అందుతాయి. నత్రజని, భాస్వరం పోషకాలు తక్కువ పరిమాణంలో.. పొటాష్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. ఈ పోషకాలు ఇసుక భూములు, నల్లరేగడి భూముల్లో తక్కువగా ఉండే అవకాశాలున్నాయి.

కరగని రూపంలో భాస్వరం

సాగవుతున్న భూముల్లో 60శాతం కంటే ఎక్కువగా ఉన్న భాస్వరం పోషకం కరగని డై కాల్షియం, ట్రై కాల్షియం ఫాస్ఫేట్ల రూపంలో ఉంది. తేలిక భూముల్లో కంటే బరువు నేలల్లో(వరి పండించే డెల్టా భూములు) భాస్వరం పోషకం ఎక్కువ శాతం మొక్కలకు అందుబాటులో లేని రూపంలో దాగి ఉంది. రైతులు వాడే భాస్వరపు ఎరువుల్లోని భాస్వర పోషకం మోనో కాల్షియం ఫాస్ఫేట్ రూపంలో ఉంటుంది. ఇది పూర్తిగా నీటిలో కరుగుతుంది. కరిగిన వెంటనే నేలలోని అల్యూమినియం, ఐరన్ ఆక్సైడ్లతోనూ కాల్షియం, మెగ్నీషియం కార్బొనేట్లతోనూ రసాయన చర్య జరుగుతుంది. ఇవి కరగని రూపంలో ఉండి తర్వాత భూమిలోని సూక్ష్మజీవుల చర్యల వల్ల మొక్కకు అందుబాటులోకి వస్తాయి.

భాస్వరం ప్రాముఖ్యత..

- భాస్వరాన్ని లవణాల రూపంలో మొక్కలు తీసుకుంటాయి.
- భూమిలో సేంద్రియ ఎరువులు కుళ్లేందుకు దోహదపడుతుంది.
- కణ విభజన, పైరు అభివృద్ధి, మొక్క తొందరగా నిలదొక్కుకునేందుకు ఉపయోగపడుతుంది.
- భాస్వరం తగినంత ఉంటే పైర్లకు కలిగే దుష్ఫలితాలను అరికడుతుంది.
- మొక్కకు అవసరమైన పిండి పదార్థం తయారు చేసుకునే కిరణజన్య సంయోగక క్రియలో కీలకపాత్ర వహిస్తోంది.

సాగు భూములతో పోషకాలు లభ్యం



మొక్కలకు కావాల్సిన పోషకాలు సాగు భూమి ద్వారా లభ్యమవుతాయి. పోషక పదార్థాల లభ్యత నేల రకాన్ని బట్టి నేల భౌతిక, రసాయన లక్షణాలు, సూక్ష్మజీవుల చర్య, వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. భాస్వరం ప్రాముఖ్యం, జీవ ఎరువుల ఉపయోగాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి.

– లావణ్య, ఇన్‌చార్జి ఏడీఏ, కోరుట్ల

క్లుప్తంగా

కొండగట్టులో ప్రభుత్వ విప్ పూజలు


విప్‌ను సత్కరిస్తున్న ఈవో రామకృష్ణ రావు

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించారు. అనంతరం ఈవో రామకృష్ణరావు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాసగౌడ్, తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తూరి సురేందర్ అనారోగ్యం, గుమ్మడి దారి రాజేశం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఆదివారం పరామర్శించి, బాధిత కుటుంబాలకు రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, చొప్పదండి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొత్తూరి మహేష్, నాయకులు పాల్గొన్నారు.

స్తంభంపల్లి చెరువుకు నీటి విడుదల

వెల్గటూర్: ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ డీ–53 కెనాల్ ద్వారా స్తంభంపల్లి పెద్ద చెరువుకు ఆదివారం నీటిని విడుదల చేశారు. పంటలు చివరి దశలో ఉన్నాయని, చెరువులో నీరు లేక స్తంభంపల్లి చెరువుపై ఆధారపడిన స్థంభంపల్లి, వెంకటాపూర్, పాశిగామ గ్రామాల రైతుల పంటలు ఎండిపోయేలా ఉన్నాయని, ఎస్సారెస్పీ నుంచి నీరు విడుదల చేయాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌ను మూడు గ్రామాల ప్రజలు కలిసి విన్నవించగా స్పందించిన ప్రభుత్వ విప్ వెంటనే నీరు విడుదల చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అల్లం కుమార్, అత్తె శేఖర్, కంటెం రాజు, కంటెం సత్తయ్య, రాందేని కోటయ్య, సప్ప లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు, టీచర్లు ఓటు నమోదు చేసుకోవాలి


ఓటరు నమోదు ప్రారంభించిన శ్రీనివాస్

మల్లాపూర్: పట్టభద్రులు, టీచర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మండల ఇన్‌చార్జి వడ్డెపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టభద్రులు, టీచర్ల ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ఓటరులందరూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ, మండల ఉపాధ్యక్షులు లవంగ శివకుమార్, పట్టణ అధ్యక్షుడు ముష్కరి రాజ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

మేడిపల్లి: మండలంలోని కల్వకోటలో మండల వ్యవసాయ అధికారి ఎండీ షాహిద్ అలీ పత్తి పంటలను పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పత్తిలో రసం పీల్చు పురుగులు, తామర పురుగు, తెల్ల దోమ, పేను బంక, పత్తి పంటను ఎక్కువ ఆశించే అవకాశాన్ని ఉంటుందని రైతులకు తెలిపారు. రైతులు రసం పీల్చే పురుగు ఉదతి ఎక్కువగా ఉంటే అసెటమీప్రిడ్ 50 గ్రాములు పరేఖ లేక తయ మిథ్యాక్జిమ్ అనే మందు ఎకరాకి 40 గ్రాములు లేదా ఇమీడా క్లోప్రిడ్ అనే మందు 60 మిల్లీలీటర్లు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో లక్ష్మీరాజం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

వెల్గటూర్: వెనుకబడిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మండలంలోని జగదేవుపేటలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అడ్లూరి సమక్షంలో గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్తులు పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ద్వారా మాత్రమే జరుగుతుందని నమ్మి పార్టీలో చేరిన గ్రామస్తులకు ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తనను కలవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక, వైస్ చైర్మెన్ గోళ్ల తిరుపతి, నక్క విజయ్ కుమార్, బచ్చల స్వామి తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

క్రీడాకారులకు ప్రభుత్వ విప్ అభినందన

ధర్మపురి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్–17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు గీతిక, ప్రానికత్ ను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆదివారం అభినందించారు. క్రీడాకారులతో పాటు కోచ్‌లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించి సన్మానించారు. భవిష్యత్తులో ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పారిశుధ్య కార్మికుల విధులు

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి పారిశుధ్యం నిర్వహిస్తుండడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో జగిత్యాల మునిసిపల్ కార్మికులకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. పారిశుధ్య కార్మికుల కోసం ఐఎంఏ వైద్యశిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో 45 మంది వైద్యులు పాల్గొనగా, 213 మంది మున్సిపల్ కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, ఐఎంఏ అధ్యక్షుడు గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, వైద్యులు, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

మహిళా సంఘ భవనానికి నిధులు కేటాయించాలి

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం అక్షర మహిళా సమాఖ్య శాశ్వత భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరుకు కృషి చేయాలని ఆదివారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మహిళా సంఘ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జగిత్యాల సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, మహిళా సంఘ సభ్యులు గంగాభవాని, కళావతి, జమున, సుమలత, విజయలక్ష్మి, లత, ఎల్లవ్వ పాల్గొన్నారు.

వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం

మల్యాల: మండలంలోని గుడిపేట గ్రామానికి చెందిన కుసుమ రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుడి వైద్య చికిత్స నిమిత్తం మల్యాల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పలువురు నుంచి విరాళాలు సేకరించారు. ఎన్ఆర్ఐ వడ్డెపల్లి శ్రీనివాస్, వడ్డెపల్లి శశాంక్, రూ.5 వేలు,లక్ష్మీ ఏజెన్సీస్ ఐత మహేశ్, కుసుమ గణేశ్ రూ.5 వేలు, పద్మశాలీ కుల సంఘ సభ్యులు, వివిధ కులాలకు చెందిన పలువరు రూ.51,302 సేకరించి, కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్, దూస వెంకన్న, బండారి అశోక్, శ్రీహరి, గాజుల మల్లేశం, కుసుమ గణేశ్, సత్యనారాయణ, పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న పద్మశాలీ సంఘం సభ్యులు

వైద్యం కోసం ఆర్థికసాయం

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని ఇబ్రహీం అనే క్షతగాత్రుడికి వైద్యఖర్చుల కోసం ఇబ్బందులు పడుతుండగా ఆదివారం అదే గ్రామానికి చెందిన సూతరి తిరుపతిరెడ్డి ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి ని పలువురు అభినందించారు.

మహా సమ్మేళనం విజయవంతం చేయాలి

మేడిపల్లి: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నవంబర్ 3న జరిగే కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి మండల కేంద్రంలో డీఎస్పీ నాయకులు ఆదివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ఉమ్మడి మండల ఇన్‌చార్జి కోటేష్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 90% శాతం బీసీ.ఎస్సీ.ఎస్టీ పీడిత ప్రజల ఆత్మగౌరవం, అధికారం కోసం, అగ్రకులాల భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేయడానికి ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. కార్యక్రమంలో బాబు మహారాజ్, భీమారం మండల బాధ్యులు అరవింద్ మహారాజ్, విజయ్ రాజు, గౌతమ్ సురేష్, గంగరాజం, వేణు, జగన్, పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాలరూరల్: రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327–ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆవిర్భంచి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా విద్యుత్ సంస్థ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎస్. రాంజీనాయక్. సంఘం రాష్ట్ర సభ్యుడు బాలు నాయక్, రవీందర్ రావు, సంధ్య, చంద్రకళ, ప్రమోద్, ప్రకాష్,శంకర్, రాజమల్లు పాల్గొన్నారు.

ఈ-పంచాయతీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సంతోష్


సంతోష్‌కుమార్

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా ఈ–పంచాయతీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పల్లికొండ సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి. రమేశ్, ఉపాధ్యక్షుడిగా వెంకటరమణ, మౌనిక, కోశాధికారిగా అరుణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా నితీష్, మధు, సంతోష్, కార్యవర్గ సభ్యులుగా రాంప్రసాద్, శివలీల, వేణు, రాజును ఎన్నుకున్నారు.

ఎంఐఎం పట్టణ అధ్యక్షుడి ఎన్నిక

కోరుట్ల: కోరుట్ల పట్టణ ఎంఐఎం అధ్యక్ష ఎన్నికను ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని 10 వార్డుల్లో ఎంఐఎం సభ్యత్వ నమోదు అనంతరం 10 వార్డుల్లో ఆదివారం అధ్యక్షులను ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ రఫీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు సమద్ బిన్. అబ్దాత్, కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గులాం అహ్మద్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

హైస్కూల్ వాడ అధ్యక్షుడిగా భాస్కర్

రాయికల్: పట్టణ పద్మశాలీ హైస్కూల్ వాడ సంఘం అధ్యక్షుడిగా కట్టికోల భాస్కర్, ఉపాధ్యక్షుడిగా మామిడాల నాగభూషణం. కార్యదర్శిగా అనుమల్ల వెంకటరమణ, కోశాధికారి గా దాసరి శ్రీనివాస్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం నాయకులు బోగరాం,బోగ రాజేశం, మోర శంకర్,భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్లు అంకితభావంతో పనిచేయాలి

జగిత్యాల: నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్‌లో నూతన ఉపాధ్యాయుల సమ్మేళనం –విద్యాసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, ప్రభుత్వ పాఠశాలల మనుగడకు కృషి చేయాలని సూచించారు.పీఆర్టీయూ అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. సమావేశంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్‌రావు, యాల్ల అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

కోరుట్ల: పట్టణంలోని 21వ వార్డులోని మజీద్ మజ్లిఫా పక్కన గల ఉర్దూ మీడియం పాఠశాలలో ఆదివారం వసుధా హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యువజన సంఘ నాయకులు వైద్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎండీ మోసిన్, అజ్మత్, ఆరిఫ్, ఇమ్రాన్, రషత్, నవీద్, మోమిన్, ఇర్ఫాన్, హఫీజ్, సుఫియాన్, అస్లామ్, ఆఫ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు రోడ్లతో ఇబ్బంది


మూలమలుపు వద్ద కమ్మేసిన చెట్లు

మేడిపల్లి: మండంలోని దేశాయిపేట ఎల్లమ్మ గుడి వై జంక్షన్ నుంచి గోవిందారం వైపు వెళ్లే ప్రధానరోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఏళ్ల క్రితం వేసిన సింగిల్ లైన్ రోడ్డు కావడంతో గుంతలు పడి ప్రయాణం నరకంలా మారింది. హరితహారంలో పెట్టిన మొక్కలు ఏపుగా పెరిగి కొమ్మలు రోడ్లపైకి రావడంతో ఒక వాహనం వెళ్తే ఇంకో వాహనం వెళ్లడం ఇబ్బందిగా మారింది. సింగిల్ లైన్ రోడ్డు కావడంతో డబుల్‌రోడ్డుపై వెళ్లే వేగాన్నే సింగిల్ లైన్‌లో కొనసాగించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దేశాయిపేట శివారు వద్ద మూలమలుపు వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్లపైకి వచ్చిన కొమ్మలను తొలగింపజేయాలని, అలాగే మోత్కురావుపేట వరకు డబుల్‌రోడ్డు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



జగిత్యాలటౌన్: పట్టణంలోని ధర్మారం, గొల్లపల్లి బస్‌స్టాండులో ప్రయాణికులు వేచి ఉండేందుకు నిర్మించిన బస్టాండ్‌ను ఆక్రమించి ఆటోలు నిలుపుతుండటంతో ప్రయాణికులు రోడ్డుపైనే నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. బస్టాండ్ ప్రాంగణం ఆటోలతో నిండిపోవడంతో ఆర్టీసి బస్సులు ఎక్కడపడితే అక్కడే నిలుపుతున్నారు. దీంతో అసలు బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియక ప్రయాణికులు అటూ ఇటూ పరుగెత్తాల్సి వస్తుందంటున్నారు.దీంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చొరవ తీసుకుని ధర్మారం, గొల్లపల్లి బస్టాండ్‌లో ఆటోలు నిలపకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సునీత,డిపో మేనేజర్, సెల్ నంబర్: 9959224547

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

అంకితభావం, జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలి

మల్లాపూర్: పోలీసులు అంకితభావం, జవాబుదారితనంతో విధులు నిర్వహించాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో గస్తీ, పెట్రోలింగ్, విజుబుల్ పోలీసింగ్‌లను పెంచాలన్నారు. పాతనేరస్తులు, సస్పెక్ట్‌లు, రౌడీషీటర్లపై నిఘా ఉంచాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై కిరణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుళ్లు కోటేశ్వర్‌రాజు, నర్సింగంరావు, నీలినాయక్, పోలీస్ కానిస్టేబుళ్లు వెంకటేశ్, రత్నసాగర్, నరేందర్, వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న డీఎస్పీ, పోలీసులు

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలి

సారంగాపూర్: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రి అన్నారు. బీర్‌పూర్ మండలం కొల్వాయి శ్రీసీతారామచంద్ర ఆలయ కల్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన మండల ఆర్య వైశ్య మహాసభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయ రంగంతో పాటు, విద్యా, వైద్య, వ్యాపార, వ్యవసాయ అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. రాజకీయంగా మరింత రాణించాలని, సామాజిక సేవల్లో విస్తృతంగా పాల్గొని ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఆర్యవైశ్యమహాసభ ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్

బీర్‌పూర్‌కు చెందిన అక్కినపెల్లి వేణుగోపాల్ ఆర్య వైశ్య మహసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. మండల అధ్యక్షుడిగా రేగొండ రమేష్, ఉపాధ్యక్షుడిగా అనంతుల సత్తయ్య, గౌరవ అధ్యక్షుడిగా అక్కినపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా అక్కినపెల్లి రాము, కోశాధికారిగా గుండ రమేష్, సాంకేతిక సలహదారుడిగా కాసం వేణుగోపాల్, సభ్యులుగా కాసం మల్లేశం నియమితులయ్యారు. కార్యక్రమంలో ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు కూరగాయల సంతోష్, మర్యాల రాజన్న, పాత రమేశ్, రాజయ్య,రాము ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

శతాధిక వృద్ధుడి జన్మదిన వేడుకలు


కుటుంబ సభ్యుల మధ్య వేడుకలు

పెగడపల్లి: మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధుడు బోయినిపల్లి భూశంకర్‌రావు జన్మదిన వేడుకలను ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భూశంకర్‌రావు, కాంతమ్మ దంపతులకు ముగుర్లు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కాంతమ్మ గతంలోనే మృతి చెందింది. భూశంకర్‌రావు 1924లో జన్మించాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. వందేళ్ల పూర్తయిన సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఆయన కుటుంబ సభ్యులు తరలివచ్చారు.

దాడిచేసిన వ్యక్తిపై కేసు

సారంగాపూర్: అసభ్యపదజాలంతో దూషించి దాడి చేసిన వ్యక్తిపై ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం సారంగాపూర్ మండల కేంద్రానికి ఎండీ. ఫరీన్ భర్త ఇస్మాయిల్‌కు రోడ్డు ప్రమాదం జరిగింది. ఇస్మాయిల్‌కు జరిగిన రోడ్డు ప్రమాదంపై సారంగాపూర్‌కు చెందిన జాకీర్‌కు తెలిసినప్పటికీ ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదు. రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసినా మాకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో, నేను ఎందుకు చెప్పాలి అంటు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులను అసభ్యపదజాలంతో దూషించి, దాడి చేశాడు. ఫరీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జగిత్యాలకు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కథలాపూర్: జగిత్యాలలో నిర్వహించిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు కథలాపూర్ మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఎస్సీ వర్గీకరణ అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జగిత్యాలలో సభ ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కాశవత్తుల లక్ష్మిరాజం, జిల్లా లీగల్ అడ్వైజర్ బొడ్డు నరేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు దయ్యాల హన్మంతు, నాయకులు ఎర్రోళ్ల అఖిల్, మారంపెల్లి వినోద్, నారాయణ, కిరణ్, నితిన్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

కోరుట్లరూరల్: మండలంలోని సంగెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందింది. ఆదివారం ఆవు మేతకు వెళ్లగా దారి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలటంతో షాక్ తగిలి మృతి చెందినట్లు ఆవు యజమాని మునిగంటి రాజు తెలిపారు.రూ. 1.5లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.